విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 29 మార్చి 2025 పేజీలు : 5 వేల : 2.00

## కరీంనగర్ జిల్లాలో పర్మిషన్ లేకుండానే స్కానింగ్ సెంటర్లు




కరీంనగర్ జిల్లాలోని పలు ఆస్పత్రుల్లో పర్మిషన్ లేకుండా స్కానింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. కొందరు పర్మిషన్ తీసుకున్నా నిబంధనలు పాటించడం లేదు. మరికొన్ని ఆస్పత్రుల్లో అర్హత లేని డాక్టర్లు అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారం రోజులుగా కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో ఇలాంటి అక్రమాలు అనేకం వెలుగు చూస్తున్నాయి. జిల్లాలో 195 అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు ఉండగా.. వీటిలో 53 పని చేయడంలేదు. నిర్వహణలో ఉన్న 142 స్కానింగ్ సెంటర్లలో గురువారం వరకు 63 సెంటర్లను అధికారులు తనిఖీ చేశారు. ఇందులో నిర్వహణ లోపాలు ఉన్న 19 సెంటర్లకు నోటీసులు జారీ చేశారు. పర్మిషన్ తీసుకోకపోవడం, రికార్డులు మెయింటేన్ చేయకపోవడం చూస్తే కొన్ని స్కానింగ్ సెంటర్లలో గుట్టుగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే నోటీసులు ఇచ్చిన స్కానింగ్ సెంటర్ల పేర్లను అధికారులు గోప్యంగా ఉంచడంపై సందేహాలు వ్యక్తవుతున్నాయి. మొబైల్ అల్ట్రాసౌండ్ మెషిన్ సీజ్ కరీంనగర్ సిటీలోని శ్రీలత మెటర్నటీ నర్సింగ్ హెూమ్‌లో అనుమతి లేకుండా మొబైల్ అల్ట్రా సౌండ్ మెషిన్ ను వినియోగించడం బుధవారం అధికారుల తనిఖీల్లో వెలుగు చూసింది. డీఎంహెచ్‌వో వెంకటరమణ ఆధ్వర్యంలో సిటీలోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్లలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో ఈ హాస్పిటల్‌ను తనిఖీ చేశారు. అనధికారికంగా రిజిస్టర్డ్ కాని మొబైల్ అల్ట్రా సౌండ్ మిషన్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో సెంటర్ ఓనర్‌కు నోటీస్ ఇచ్చి, అల్ట్రాసౌండ్ మిషన్‌ను సీజ్ చేశారు

## బ్యాంకాక్, మయన్మార్‌లో భారీ భూకంపం




మయన్మార్, బ్యాంకాక్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.7గా నమోదైంది. మయన్మార్‌లోని సాగింగ్ నగరానికి 18 కిలోమీటర్ల దూరంలో శుక్రవారం మధ్యాహ్నం 12.50 గంటలకు ఈ భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు హడలెత్తిపోయారు. పలు కార్యాలయాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. భీకర ప్రకంపనలకు ప్రజలు గజగజ వణికిపోయారు. భయంతో పరుగులు పెట్టిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శుక్రవారం ఉదయం మయన్మార్‌లోని మధ్య ప్రాంతంలో 7.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. అలాగే బ్యాంకాక్‌లో కూడా తీవ్రమైన ప్రకంపనలు సంభవించాయి. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ సహా అనేక ప్రాంతాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. థాయిలాండ్‌లో భూప్రకంపనలకు పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూడా ఊగిపోయాయి. స్విమ్మింగ్ పూల్ నీళ్లు కదిలిపోయాయి. పలు బిల్డింగ్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఇక పర్యాటన నగరమైన చియాంగ్ మాయిలో టూరిస్టులు బెంబేలెత్తిపోయారు. భయంతో ఉరుకులు, పరుగులు తీశారు. ఇక రంగంలోకి దిగిన అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక ఈ భూకంపంలో ఆస్తి, ప్రాణ నష్టం గురించి ఇంకా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఈ ఉదయం భారీ భూకంపం సంభవించినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఓరుగల్లులో గజ గజ నగరంలో టాటూ గ్యాంగ్ హల్‌చల్

# ప్రజలకు బిగ్ అలర్ట్



వరంగల్ ఇప్పటివరకు చెడ్డి గ్యాంగ్.. పార్థు గ్యాంగ్ లాంటి కరడు గట్టిన దొంగల ముఠాలను చూశాం.. కానీ ఇప్పుడు మరో డేంజర్ ముఠా దోపిడీలకు రంగంలోకి దిగింది.. అదే "టాటూ గ్యాంగ్". భారీ దోపిడీలకు పక్కా ప్లాన్ తో రంగంలోకి దిగిన ఈ ముఠా వరంగల్ ను టార్గెట్ చేసింది.. విశాలంగా ఉంటే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి లూటీలకు బరితెగిస్తోంది.. తాజాగా హనుమకొండ %్రూ% పరిధిలోని ఓ ఇంట్లో భారీదోపిడీకి ప్రయత్నం చేశారు.. అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. సీసీ కెమెరా ఫుటేజ్ చూసి షేక్ అయిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యారణ్యపురిలో జరిగిన రాబరీ నగరమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. సీసీ కెమెరా ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఈ దోపిడికి పాల్పడిన ముఠా మామూలు దొంగలు కాదని కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అని గుర్తించారు.. మొత్తం ఆరుగురు వ్యక్తులు ముసుగులు ధరించి దోపిడీలకు పాల్పడ్డారు. వాళ్ళ ఒంటిపై ప్రతిఒక్కరి ఎడమ చేతిపై పచ్చబొట్టు, చేతిలో మారణాయుధాలు కలిగి ఉండడం చూసి ఇదేదో డిఫరెంట్ డేంజర్ గ్యాంగ్‌గా భావిస్తున్నారు. ఈ ముఠా ఇంట్లోకి ప్రవేశించిన సమయంలో ఆ ఇంట్లోని వారు గాఢ నిద్రలో ఉన్నారు. ఎవరు నిద్రలేచి ప్రతిఘటించకపోవడంతో అంతా ప్రాణాలతో బయటపడ్డారు.. లేకపోతే ఊహించిన విధంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ దోపిడీ ఘటన జరిగి 24 గంటల వ్యవధిలో వాళ్ళు ఇంకా సిటీ దాటి వెళ్ళలేదని పోలీసు నిఘా వర్గాలు, సీసీఎస్ టీమ్స్ గుర్తించాయి. ఆరు ప్రత్యేక బృందాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ముఠా వరంగల్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని. కచ్చితంగా ఏదో ఒక దారుణానికి పాల్పడతారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ముందుగా అప్రమత్తమైన పోలీసులు. నగర పరిసరాలన్నీ జల్లెడ పడుతున్నారు. టాటూ దొంగల గురించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ దొంగల గురించి ఏమైనా సమాచారం ఉంటే. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

## తెలంగాణలో఼ దారెత్తిస్తున్న ఎండలు


# ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్




తెలంగాణలో సూర్యుడు సుర్రమనిపిస్తున్నాడు. బయట అడుగుపెడితే చాలు మాడు పగలగొడుతున్నాడు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు పొడి వాతావరణం మూలానా ఎండలు మరింత పెరగనున్నాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య మహారాష్ట్రలో పాటు మధ్య కర్ణాటక నుంచి ఉత్తర కేరళ వరకు సగటు సముద్ర మట్టం 900 మీటర్లు ఎత్తులో కొనసాగిన ద్రోణి బలహీన పడటంతో ఎండలు మండిపోతున్నాయి. దీంతో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు జనాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదు అవుతున్నాయి. గురువారం అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 41.9 డిగ్రీలు నమోదు కాగా నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సైతం 41 నుంచి 42 డిగ్రీల దాకా నమోదు కావడం ఆందోళన కలిగించే అంశమనే చెప్పాలి. మార్చి నెల చివరి రోజుల్లో పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో వాతావరణం ఏ స్థాయిలో ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భారీ ఎండలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలో ఆందోళనకరంగా మారుతున్నాయి. మరోవైపు రాజధాని హైదరాబాద్ నగరంలో ఎండలు మండుతున్నాయి. రెండు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరడంతో నగరవాసులు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో నగరవాసులు బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం నగరంలోని కాప్రా, నాచారం, ఎల్‌బీనగర్, జూబ్లీహిల్స్, యూసుఫ్?గూడ, బేగంపేట ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు, గాజులరామారం,చాంద్రాయణ గుట్ట, చార్మినార్, రాజేంద్రనగర్‌లలో అత్యధికంగా 40 డిగ్రీలుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశముందని బేగంపేట వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు.

## సన్నబియ్యం వచ్చేశాయ్

### వచ్చే నెల నుంచే రేషన్‌షాపుల్లో పంపిణీ




రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. రేషన్ దుకాణాలకు సన్న బియ్యాన్ని తరలించే కార్యక్రమాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు చేపట్టారు. అవసరమైన స్టాకును ముందుగానే తీసుకొచ్చి గోదాముల్లో భద్ర పరిచారు. అక్కడి నుంచి రేషన్‌షాపులకు తరలించే ప్రక్రియను కూడా ప్రారంభించారు. సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఏప్రిల్ 1 నుంచే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణములు



**ములుగు మార్చి 28 మనవార్త**

ములుగు జిల్లా మహిళలు,పిల్లలు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు ములుగు జిల్లా దివ్యాగులకు 29 మార్చి 2025 రోజున ఏటూరునాగరం గిరిజన భవనము నండి గతము లో అలింకో వారిచే గుర్తించబడిన దివ్యా%శీ%గులు పస్రా,ఏటూరునాగరం, కన్నాయిగూడెం మండలాల దివ్యా%శీ%గులకు [illegible] పంపిణీ కార్యక్రమము నిర్వహించడము అని తెలిపారు.గతంలో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపు నందు పాల్గొన్న అర్హులైన దివ్యా%శీ%గులకు మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పంపిణీ చేయబడును.తప్పక హాజరు అయ్యి మీ యొక్క సహాయ ఉపకారణలు తీసుకోగలరు అని జిల్లా సంక్షేమ అధికారిని కే.శిరీష తెలిపారు.

# పశువుల సంతవేలం పాటకు స్పందన కరువు




**బూర్గంపాడు/మనవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ లో గ్రామపంచాయతీ నందు సంత వేలంపాట పంచాయతీ కార్యదర్శి భవాని ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ. సుధీర్, ఎం పి ఓ. బాలయ్య అధ్యక్షతన బహిరంగ వేలంపాట నిర్వహించారు. కొత్త తరహాలో పాట నిర్వహించేందుకు సన్నహాలు చేయగా తీవ్రస్థాయిలో గ్రామస్తులు డి ఎల్ పి ఓ.వైఖరిని వ్యతిరేకించారు. గత మాదిరిగానే 25 సంవత్సరాల నుంచి సాంప్రదాయంగా వస్తున్న పద్ధతిని అవలంబించాలని డి ఎల్ పి ఓ ని గ్రామ పెద్దలు కోరగా ఎట్టకేలకు పాత పద్ధతినే అనుసరించినప్పటికీ సర్కార్ వారి పాట 35 లక్షలు ప్రకటించడంతో డిపాజిటర్ల గుండెజారి గల్లంతయింది. గత ఏడాది పాట 26 లక్షల 45 వేలకు తేజావత్ కోటేశ్వరావు పాటను కైవసం చేసుకోగా పెట్టిన పెట్టుబడి రాక అవస్థలు పడుతుంటే , ఈ ఏడాది పాటను అమాంతం 9 లక్షలకు పెంచడంతో డిపాజిటర్ల గొంతు మూగ పోయినందున మొరంపల్లి బంజరసంత వేలంపాట వాయిదా పడింది. డిపాజిటర్ల మౌనానికి ప్రధాన కారణం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టుల తనిఖీలతో సంతకు వచ్చే పశువులను రహదారి ఉన్నప్పటికీ అట్టి వాహనాలను గోశాలలకు పంపుతూ రైతులను నష్టపరచడంతో సంతకు పశువులు రాక క్రయ విక్రయాలు జరగక సంత నిర్వాహకులు అప్పుల ఊబిలో పడటంతో డిపాజిటర్ల ముందుకు రాలేదు. అంతేకాక డి ఎల్ పి ఓ కొత్త ఆంక్షలు తెచ్చి పెట్టడంతో లక్షలు వెచ్చించి పాడిన పాటకు కొత్త చిక్కులు ఆటంకంగా మారాయని డిపాజిటర్లు వాపోతున్నారు. ఈ ఆంక్షలుతోచేసేది ఏమి లేక డిపాజిటర్లు చేతులెత్తేసీ వెను తిరగటంతో. అసంతృప్తి చెందిన అధికారులు చేసేది ఏమి లేక వేలం పాటను వాయిదా వేశారు. మొరంపల్లి బంజారా సంత ఉమ్మడి పంచాయతీకి ఆదాయ మార్గం సంత అయినప్పటికీ నిర్వహించే పద్ధతిలో లోపం ఉన్నందున డిపాజిటర్లు చేసేదేమీ లేక వెళ్లిపోయారు. ఈసారి పాట నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు లోపాలను సవరించుకొని ఆదాయ మార్గాలను అనుసరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ సోషల్ మీడియా కన్వీనర్ గా కొరిమి సంతోష్




**శంకరపట్నం:మార్చి 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం జర్నలిస్ట్ యూనియన్ లో సభ్యుడిగా శుక్రవారం కొరిమి సంతోష్ కుమార్ సభ్యత్వాన్ని స్వీకరించారు.ఇప్పటి వరకు గల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) లో తన సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు సంతోష్ కుమార్ ప్రకటించారు.శుక్రవారం సాయంత్రం శంకరపట్నం మండల జర్నలిస్టుల యూనియన్ గౌరవ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి సలహాదారులు కొరిమి వెంకటస్వామి ఇతర సభ్యుల సమక్షంలో యూనియన్ అధ్యక్షులు కోరెం శ్రీనివాసరెడ్డి సంతోష్ కుమార్ కు శాలువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన శంకరపట్నం మండల జర్నలిస్ట్ యూనియన్ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించారు.శంకరపట్నం జర్నలిస్ట్ యూనియన్ కు చెందిన పలువురు నాయకులు సంతోష్ కుమార్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉన్నారు.

# వేములవాడలో విద్యుత్ వైర్లు దొంగతనం చేస్తున్న వ్యక్తికి దేహశుద్ధి



**వేములవాడ మార్చి 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలో ఎలక్ట్రిక్ వైర్లను గత కొంతకాలంగా దొంగతనం చేస్తున్న వ్యక్తిని పట్టుకుని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అయితే నిందితుడు కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అగ్రహారం అంజన్న ఆలయంలో హుండీ లెక్కింపు..




**-సమకూరిన 2లక్షల 3వేల 292 రూపాయల నగదు ఆదాయం....**

**వేములవాడ మార్చి 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో శుక్రవారం హుండీలను లెక్కించడం జరిగినది. స్వామి వారి 3నెలల హుండీ ఆదాయం 2,03,292రూపాయలు వచ్చినది ఇట్టి కార్యక్రమం లో ఆలయ కార్య నిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్ ఆలయ వంశీయ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్ మరియు దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం.రాజమౌళి ఆలయ అర్చకులు, సిబ్బంది సిరిసిల్ల సత్యసాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో కళ్యాణ్ జ్యువెలర్స్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన సూపర్‌స్టార్ నాగార్జున




**-షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మెగా-లాంచ్ ఆఫర్‌లను ప్రకటించిన జ్యువెలరీ బ్రాండ్...**

**శేరిలింగంపల్లి మార్చ్ 28 (మన వార్త ప్రతినిధి)**

భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన , ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్,హైదరాబాద్‌లోని చందానగర్‌లో తమ షోరూమ్‌ను వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది.సూపర్‌స్టార్ నాగార్జున చేతుల మీదగా ప్రారంభించిన ఈ సరికొత్త షోరూమ్ ద్వారా రాష్ట్రంలో బ్రాండ్ కార్యకలాపాలను మరింత విస్తరించటమే లక్ష్యంగా పెట్టుకుంది.ఈ షోరూమ్ కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన అద్భుతమైన డిజైన్‌ల శ్రేణిని అందిస్తుంది,వీటిలో ముహూరత్ (వివాహ ఆభరణాల శ్రేణి),ముద్ర(చేతితో రూపొందించిన యాంటిక్ ఆభరణాలు), నిమా(టెంపుల్ జ్యువెలరీ),మరెన్నో ప్రసిద్ధ బ్రాండ్‌లు ఉన్నాయి.కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన జీవనశైలి ఆభరణాల బ్రాండ్ - కాండెరే ఆవిష్కరణ ద్వారా ఈ ప్రారంభోత్సవ వేడుకలు మరింత ఆకర్షణీయంగా మారాయి. రూ.10,000/- ధరలతో ప్రారంభమయ్యే కాండెరేలోని ఆభరణాలు ఆదర్శవంతమైన బహుమతిగా నిలుస్తాయి.సూపర్‌స్టార్ నాగార్జున మాట్లాడుతూ,కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉంది. ట్రస్ట్ ఈజ్ ఎవ్రీథింగ్ అనే కంపెనీ సిద్ధాంతానికి అనుగుణంగా వారు చూపుతున్న నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది. మీ అందరినీ కలుసుకునే అవకాశం లభించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను అని అన్నారు.కొత్త షోరూమ్ గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ,ఒక కంపెనీగా,మేము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నాము.గత కొద్ది సంవత్సరాలుగా,మేము ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించాము, చందానగర్‌లోని కొత్త షోరూమ్ మా మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని,అదే సమయంలో మా విలువైన కస్టమర్లకు మరింత సౌలభ్యం,అవకాశాలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము అని అన్నారు.

# స్వర్ణగిరి సకలైశ్వర్య ప్రధాయిని శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ



**-స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్వర్ణాభరణాలతో , పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని మహా మంగళ హారతులను సమర్పించగా భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# కోనయపల్లి లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**-సుదీర్ఘమైనటువంటి 30 ఏళ్ల పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం: గుండా తామస్ మాదిగ..**

**వేములవాడ మార్చి 28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి 13 వార్డులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కుల బంధువుల ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ హాజరై వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఎండ్ల అలుపెరుగని పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ చట్టబద్ధత కల్పించడం జరిగింది అన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది మాదిగ బిడ్డలు అమరులైనారు వారికి జోహార్లు తెలుపుతూ అలాగే ఈ ఉద్యమంలో గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీస్ నాయకులు తమ కుటుంబాలను వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేస్తూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి జాతీయ మరియు రాష్ట్ర జిల్లా మండల నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు వర్గీకరణ అంశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అన్ని పార్టీ నాయకులు కుల సంఘాలకు ప్రజా ప్రతినిధులకు సహకరించినందుకు ఉద్యమాభి వందనాలు ఎస్సీ వర్గీకరణలో కొన్ని లోటుపాట్లు జరిగినాయి వాటిని మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేయడం జరిగింది అన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించి బిల్లుకు చట్టబద్ధత కల్పించింది. రానున్న రోజుల్లో లోపాలను సవరిస్తూ చట్టాన్ని చేయాల్సిందిగా మరొక అవకాశం కల్పించాలని థామస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జనార్ధన్ మూడపల్లి రాజయ్య ఎరెల్లి దేవయ్య కోటగళ్ల మొండయ్య బోడోల్ల మహేష్ రమేష్ నేదురి శేఖర్, దేవయ్య మ్యాకల బాబు కోటగాళ్ల మొండయ్య మైసయ్య శంకర్ శకుంతల భారతవ్వ సాలవ్వ పద్మ మరియు మాదిగ కులభాంధవులు తదితరులు పాలొన్నారు.

# శుక్రవారం సభ అతివలకు భరోసా




**శంకరపట్నం:మార్చి28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ప్రతి మహిళను ఆరోగ్యవంతుగాలిగా తీర్చిదిద్దడమే ఆరోగ్య మహిళా కార్యక్రమం లక్ష్యం అని మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్ అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ అంగన్వాడి సెంటర్-1 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైద్యాధికారి శ్రావణ్ హాజరయ్యారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి మహిళలకు వివరించారు. సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు.ముత్తారం, కన్నాపూర్ అంగన్వాడి సెంటర్-1 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్వేత ముఖ్యఅతిథిగా హాజరై ఆరోగ్య మహిళా కార్యక్రమం పై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ అరుణ పోషకాహారంపై మరియు పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించారు. పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో ముందస్తు ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సరోజన, ఏఎన్ఎం గీత,అంగన్వాడి టీచర్లు ఆశాలు,తల్లులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన..



**ఇల్లంతకుంట మార్చి 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని కంది కట్కూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఎస్సి కాలనీ విద్యార్థులు,ఉపాధ్యాయులు క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం రోజున పొత్తూరు గ్రామంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ను సందర్శించారు.బ్యాంక్ మేనేజర్ లింగంపల్లి రామకృష్ణ బ్యాంక్ లో నిర్వహిస్తున్న విధులు,పొదుపు ఉపయోగం,డబ్బులు జమ ఖర్చుల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు బ్యాంక్ ఖాతాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనువోజు రాజు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపాక జామ మసీదు లో ఇఫ్తార్ విందు..



**ఇల్లంతకుంట మార్చి 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని జామ మసీదులో రంజాన్ పండుగా సందర్భంగా ముస్లిం సోదరులకు మండల నూరు భాషా సంఘం అధ్యక్షుడు మహమ్మద్ సలావొద్దీన్ శుక్రవారం రోజున ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్,కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి,ఎండి అలీం,షాబీర్,కుర్షిద్,మున్నా,రెహన్,ఆఫ్రిద్,అహద్,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నిక..



**ఇల్లంతకుంట మార్చి 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయవాది ఇల్లంతకుంట మండలం మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్ తన యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని తెలియజేశారు.

# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

**-సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలి...**
**-చందుర్తి సర్కిల్ కార్యాలయం,చందుర్తి, రుద్రంగి పోలీస్ స్టేషన్లు సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్...**
**చందుర్తి మండలం మార్చి 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
శుక్రవారం రోజున చందుర్తి సర్కిల్ కార్యాలయం, చందుర్తి , రుద్రంగి పోలీస్ స్టేషన్లతో పాటుగా రుద్రంగి మానాల చెక్ పోస్ట్ ,లింగంపేట గ్రామశివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్థూపం సందర్శించిన అనంతరం పోలీస్ స్టేషన్ల పరిసరాలు, సిబ్బంది పని తీరు,సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు,అక్రమ బెట్టింగ్ ,గేమింగ్ యాప్స్ కలుగు అనర్థాలపైమరియు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేసుకోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు అశోక్, అంజయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణలో మండుతున్న ఎండలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఎండల తీవ్రత పెరుగుతుంది. దీని ప్రభావంతో వడ గాలుల వీస్తున్నాయి. ఇక నేడు తెలంగాణలోని 16 జిల్లాలకు హైదరాబాద్ లోని వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. అందులో భాగంగా ఆదిలాబాద్ , కొత్తగూడెం , జగిత్యాల , యాదాద్రి భువనగిరి జిల్లా , జయశంకర్ భూపాలపల్లి , జోగులాంబ గద్వాల్ , ఖమ్మం , కొమరంభీం , మంచిర్యాల , ములుగు , నాగర్ కర్నూల్ , నారాయణపేట్ , నిర్మల్ , నిజామాబాద్ , పెద్దపల్లి , వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే , ఇప్పటికే తెలం గాణ రాష్ట్రంలో గరిష్టంగా 41 డిగ్రీలు ఉష్ణోగ్రతలు దాటి పోతున్నాయి. నేటి నుంచి మరింతగా ఉష్ణోగ్రతలు పెరగ నున్నాయని చెప్పుకొచ్చారు. అలాగే , ఉత్తర తెలంగాణలోని పలు జిలాల్లో 45 డిగ్రీల వరకు టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉంది..అయితే , ప్రజలు మధ్యాహ్నం సమయంలో బయటికి రావొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అవసరం అయితేనే తప్పా ఇంటి నుంచి బయటకు రావొద్దన్నారు. బయటకు వెళ్ళినప్పుడు టోపీలు , గొడుగులు లాంటివి ఉపయోగించాలని హెచ్చరించారు.కాగా , ఈ రోజు నుంచి మరో మూడు రోజుల పాటు మరింత ఎండ వేడిమి పెరిగే అవకాశం ఉంది..మరో ఐదు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం చెప్పింది.

# మహాత్మా గాంధీ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణచందర్**
**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని గురునానక్ ఫంక్షన్ హాల్లో మరియు మండల నాయకులు కే ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ మరియు మండల నాయకులు, మండలం లో గ్రామముల నాయకులు మున్సిపాలిటీ వార్డుల నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం గా భావిస్తాం అని మాకు సార్వభౌమత్వం, సామ్యవాదం, లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని,ఆలోచన, భావ ప్రకటనను, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్నికల్పించడానికి కుల, మత, ప్రాంత, వర్ణ, లింగ, ధనిక, పేద లాంటి ఏరకమైన బేధాలు లేకుండా అందరికి సమాన హక్కులు, బాధ్యతలు రాజ్యాంగం కల్పించింది అని,ఇటీవల బీజేపీ పార్టీ పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయి.విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతున్నాయి.ఇలాంటి తరుణంలో శాంతి అహింసలను మూల సూత్రాలుగా మనకు బోధించిన మహాత్ముడి స్ఫూర్తిగా, మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు కల్పించిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్త శుద్ధితో,అంకిత భావంతో అహర్నిశలు కృషి చేద్దాం అని ప్రతిజ్ఞ చేస్తే, మహాత్మా గాంధీ , బాబా సాహెబ్ అంబేద్కర్ ల యొక్క ఆశయాలను మున్సిపాలిటీ లో వార్డులలో మరియు మండలం లో ప్రతి గ్రామం లో ప్రతీ ఇల్లు తిరుగుతూ వివరిస్తూ ముందు కెళ్తామని, అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమలను కూడ ప్రజల్లో తీసుకెళ్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పూర్ణచెందర్, చింత అశోక్ కుమార్, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు పింగళి రమేష్, ఎండి ఆరిఫ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఆర్టీఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు, మాజీ కౌన్సిలర్ సురేష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు సాహిద్ అలీ,సూరం చంద్రమౌళి, చిన్న రమేష్, హాజీ, ఉత్తూరి రవీందర్, రంజిత్ సింగ్, నవాబ్ ఖాన్, బోడ రాజు మరియు మున్సిపాలిటీ వార్డ్ అధ్యక్షులు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో మొక్కజొన్న పంట నష్టపరిహారంపై సమావేశం



**ములుగు మార్చి 28 మనవార్త**
ములుగు జిల్లాలోనీ వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలంలలో సంభవించిన మొక్కజొన్న వైఫల్యం పై తేదీ 25 మార్చి 2025 రోజున రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యం లో ఆ ప్రాంత రైతులతో, అధికారులతో సమావేశం నిర్వహించి సమావేశంలో అందరి అభిప్రాయాలు సేకరించి రైతులకు త్వరితంగా స్వాంతన చేకూర్చే విధంగా పలు సూచనలు చేయడం జరిగినది.దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగము నేటి వరకు క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది.కమిషన్ సూచించిన విధంగా ఆత్మహత్య చేసుకున్న రైతు యొక్క గృహాన్ని త్రీ మెన్ కమిటీ సందర్శించి నివేదికను తయారుచేసి జిల్లా అడ్మినిస్ట్రేషన్ కి పంపడం జరిగింది.దీంతోపాటుగా మృతుని యొక్క కుటుంబానికి సత్వర ఆర్థిక సహాయం చేయుట కొరకు 25 వేల ఆర్థిక సహాయం ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జీవోఎంఎస్ నెంబర్.70 ప్రకారము మంజూరు చేయడం జరిగింది.అదేవిధంగా ఎన్.ఎఫ్. బి.ఎస్. స్కీం కింద 20 వేల ఆర్థిక సహాయం చేయుటకు గాను చేయూత పోర్టల్ ద్వారా అప్డేట్ చేయడం జరిగినది. అదేవిధంగా కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారం మృతుని యొక్క పిల్లలను ఏహెచ్ఎస్ బాయ్స్ లక్ష్మీ నగర్, టీ డబ్ల్యూ పిఎస్ చిరుతపల్లి నందు అడ్మిషన్ చేయడం జరిగినది. మరియొక కూతురిని స్థానిక అంగన్వాడీలో చేర్పించడం జరిగినది.పంట నష్టానికి సంబంధించిన నష్టపరిహారాన్ని నిర్దేశించుటకు శనివారం 29 శనివారం 2025 రోజున కంపెనీ యొక్క ప్రతినిధులు, ఆర్గనైజర్స్ తో కలెక్టరేట్ లో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. మీటింగ్లో పూర్తి నష్టపరిహార విలువను నిర్ధారించి నష్టపోయిన రైతులకు మేరుగా వారి అకౌంట్లో నష్టపరిహార మొత్తాన్ని వేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారము నష్టం సంభవించిన మండలాలలో అనగా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం లోని వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్




**-హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఏఐసిసి , పీసీసీ పిలుపు మేరకు జై బాపు జైభీం జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , కార్యక్రమ ఇంఛార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. మోడీ అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ కోరారు. గాంధీ , అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని , ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ , గాంధీ , పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్...




**-హాజరైన భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై "సమ్మిదాన్" రాజ్యాంగం కార్యక్రమాన్ని భువనగిరి పట్టణ ఎలిమినేటి మాధవరెడ్డి షాదీ ఖానాలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మండల కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ముఖ్యఅతిథిగా జై బాబు జై భీమ్ జై "సమ్మిదాన్" రాజ్యాంగ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్య కర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర్యం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ సామాజిక , ఆర్థిక , భౌగోళిక పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలైన నరేంద్ర మోడీ అమిత్ షాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక మైనటువంటి కార్యక్రమాలు చేపడుతూ వారు మాట్లాడుతూ ఈ దేశం వెనకబడడానికి కారణమే కాంగ్రెస్ పార్టీ అని చెబుతూ అలాగే రాజ్యాంగాన్ని మార్చాలి.ఎట్లా ఉండాలని అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికలు ఎట్లా రూపొందించాలని చెప్పి బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పడి రాజ్యాంగాన్ని లిఖించడం జరిగింది.ఈ మన్మోమద ప్రభుత్వానికి వ్యతి రేకంగా ఉద్యమించాలని చెప్పి దేశంలో ఉన్న సెక్యులర్ , కాంగ్రెస్ వాదులందరు కూడా జై సమ్మిదాన్ ఈ రాజ్యాంగం యొక్క విధులు విధానాలు మన హక్కులు ఏ రకంగా ఉండాలి ఎట్లా మాట్లాడాలి ఈ దేశాన్ని ఎట్లా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచన చేస్తున్న రాజ్యాంగాన్ని కూడా మార్చాలని ప్రయత్నాన్ని చేస్తూ ఈ దేశంలో రిజర్వేషన్లు ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వం ఉందని ఇలాంటి చర్యలన్నిటిని కూడా మనం ఏకకంఠంతో వ్యతిరేకించాలని బొజ్జ సంధ్య రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం , నాయకులు నరాల వెంకటస్వామి , మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లెంల జంగయ్య , భువనగిరి మండలంలోని 34 గ్రామ శాఖ అధ్యక్షులు , పులిగిల్ల బాలయ్య , ధనకోటి , తుమ్మేటి వెంకటేశం , ఓరుగంటి అంజయ్య , ఎస్. చందు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదిలో నేడే తొలి సూర్యగ్రహణం



**-మధ్యాహ్నం 2:20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6:16 గంటలకు ముగుస్తుంది...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ సంవత్సరంలో మొదటి సూర్యగ్రహణం మార్చి 29 అంటే నేడు సంభవించనుంది. ఈ గ్రహణం మీన రాశిలో సంభవిస్తుంది. కానీ..ఈ సూర్య గ్రహణం భారతదేశంలో కనిపించదు. ఇది పాక్షిక సూర్యగ్రహణం. ఈ ఏడాది మొదటి పాక్షిక సూర్యగ్రహణం యూరప్ , ఆసియా , ఆఫ్రికా , ఉత్తర అమెరికా , దక్షిణ అమెరికా , అట్లాంటిక్ , ఆర్కిటిక్ మహాసముద్రం , బార్బడోస్ , బెల్జియం , ఉత్తర బ్రెజిల్ , బెర్ముడాలతోపాటు..ఫిన్లాండ్ , ఇటలీ, ఫ్రాన్స్ , జర్మనీ , గ్రీన్లాండ్ , హాలండ్ , నార్వే , పోలాండ్ , పోర్చు గల్ , రొమేనియా , ఉత్తర రష్యా , స్పెయిన్ , మొరాకో, ఉక్రెయిన్ , ఉత్తర అమెరికా తూర్పు ప్రాంతాలు , ఇంగ్లాం డ్ మొదలైన ప్రాంతాల్లో కనిపిస్తుంది. అయితే.. భారత కాలమానం ప్రకారం..శని వారం మధ్యాహ్నం 2:20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6:16 గంటలకు ముగుస్తుంది. ఇది పాల్గుణ మాసం కృష్ణ పక్ష అమావాస్య రోజున సంభవించే పాక్షిక సూర్యగ్రహణం. గ్రహణం సందర్భంగా జ్యోతిష్య శాస్త్రం ప్రకారం...గ్రహణకాలంలో చేయాల్సిన పరిహారాలు ఏంటి..? ఏ జాగ్రత్తలు తీసుకోవాలి..? అసలు గ్రహణకాలంలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరమేనా..! అని అందరికీ సందేహాలు వస్తుంటాయి. మన దేశంలో కనిపించదు కాబట్టి సూత కాలం అంటూ మనకు ఏమీ ఉండదు. ఎలాంటి జాగ్రత్తలు , పరిహారాలు పాటించాల్సిన అవసరం లేదని జ్యోతిష్య శాస్త్ర వేత్తలు చెబుతున్నారు.

## జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి



**-అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి...**

**-ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి...**

**ములుగు మార్చి 28 మనవార్త**

జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని,ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్ లతొ కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు, భవనాలు,ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు,ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు,దంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని,సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని,అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు.డి ఎస్ పి రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్,ఆర్టీసీ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య..



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం శుక్రవారం రోజు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత , మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిపల్లి మసీదులో రంజాన్ పండుగ ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామూహిక ప్రార్థన "నమాజ్" అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని , మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఒకే చోట ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చేదని ఈ సంవత్సరం మన ప్రభుత్వం వచ్చాక పలు చోట్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు. ఈ నెలవంక చూసినప్పటి నుండి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి , అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కూర్ చౌరస్తాలో తాత్కాలిక బస్ షెటల్టర్ వేయడం హర్షనీయం



**-అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు..**

**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు)** లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో ఎండాకాలం ప్రారంభమైనప్పటి నుండి ఎండలు మండిపోతున్నందున ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బస్ షెల్టర్ నిర్మించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామని దానికి స్పందించి మున్సిపల్ అధికారులు బస్ షెల్టర్లు వేయడం హర్షనీయమని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నూతనంగా వేసిన బస్ షెల్టర్లను స్థానిక నాయకులతో కలిసి స్పందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రయాణికులు బాధలు అర్థం చేసుకొని బస్ షెల్టర్లు ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్, మేనేజర్, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, బొల్లెద్ల విజయ్, చాతరాజు రాజేష్, అలుగునూరి నరేష్, కండె మొగిలి, అసాది చిన్నన్న, తోగరు బాపు, అద్దూరి శివ, సునీల్, పెండెం రాజా శేఖర్, అసాది సురేష్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ మాసం నుండి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ



**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి నీడోక ప్రకటనలో వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. 2024-25 పంట సంవత్సరంలో సన్నరకం ధాన్యం క్వింటాలు ఒక్కింటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500/- చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగా సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారు. ఇందుకు సంబందించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్దిదారులు మరియు 13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటిలో 38,224 లబ్దిదారులు ఉన్నారు. మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా , వాటిలో 6,76,188 లబ్దిదారులు ఉన్నారు. అందుకు గాను ఏప్రిల్ మాసం పంపిణీ నిమిత్తం 100 శాతం సన్నబియ్యం కేటాయింపు అనగా 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయింపు చేయటం జరిగిందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు.

## రాగి అంబలి కేంద్రాన్ని సందర్శించిన డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా తాజా మాజీ సర్పంచ్ లు



**కద్తాల్. మార్చి 28. మన వార్త ప్రతినిధి**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో పి డి జి కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి పర్యవేక్షణ ఏర్పాటు చేసిన రాగి జావా అంబలి కేంద్రాన్ని శుక్రవారం డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ లు యాదయ్య, జంగయ్య, లోకేష్, హరిచంద్, తులసి రామ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వినోద్ లతో సందర్శించారు. 150 రోజుల పాటు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాగి పిండిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంబలి కేంద్రం ఏర్పాటు చేసి ఈరోజుతో 50 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బాటసారులకు రాగిజావ అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాటసారులు, ప్రయాణికులకు రాగిజావను పంపిణీ చేశారు. గుప్త మాట్లాడుతూ కడ్తాల్ లో ఏర్పాటు చేసే అంబలి కేంద్రానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున 150 రోజులపాటు రాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వేసవిలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రాగి జావా కేంద్రం వారు చేస్తున్న సేవలకు నిదర్శనం అని అన్నారు. అంబలి కేంద్రానికి సహకరిస్తున్న దాతలు అందరికీ ఆయన అభినందించారు. ప్రతిరోజు 400 మందికి పైగా బాటసారులకు రాగి జావా అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ అంజి శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## యుడిఐడి కార్డుల కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**-డిసెబిలిటి ఐడి కార్డ్స్ ను ప్రతి దివ్యాంగులు ఉపయోగించుకోవాలి..**

**-దివ్యాంగులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యూనిక్ డిసెబిలిటి ఐడి కార్డ్స్ (యుడిఐడి ) జిల్లాలో ప్రతి ఒక దివ్యాంగులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్ర వారం రోజు భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీకారం చుట్టిన యుడిఐడి కార్డుల జారీ కేంద్రంను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో 19250 మంది యుడిఐడి కార్డులు సదరం సర్టిఫికెట్ కలిగిన వికలాంగులు ఉన్నారని , ఇంకెవరైనా స్లాట్ బుక్ చేసుకోవడానికి ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ అర్హత పొందిన వారికి నిరంతరం జారీ చేయబడుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. యుడిఐడి కార్డు భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జారీ చేస్తున్నారని ఈ కార్డు పొందిన వారికి దేశంలో అన్ని విధాలుగా కార్డు ఉపయోగపడుతుందని , ( విద్య , వైద్య , ఉపాధి , పెన్షన్ , రోడ్డు రవాణ , రైలు రవాణ) పాసులు పొందుటకు , మరియు బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థల నుండి రుణాలు పొందడానికి అర్హతలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఈ రోజు స్లాట్ బుక్ చేసుకున్న 5 మంది వికలాంగులకు డాక్టర్లు నిర్ధారణ చేసి యూ డి ఐ డి సాఫ్ట్ వేర్ లో నమోదు చేయడం జరిగిందని , వారికి వికలాంగుల శాతం ననుసరించి ఐడి కార్డులు పోస్టు ద్వారా పంపించ బడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రాజారాం , డాక్టర్ చిన్న నాయక్ , డిప్యూటీ ఎం.ఎస్ డాక్టర్ కిరణ్ , ఆర్ ఎం ఓ శ్రీనివాస్ , డాక్టర్ పంజూ నాయక్ , డాక్టర్ శంకర్ , డాక్టర్ రాజలింగం , డాక్టర్ రమేష్ , డాక్టర్ బాలాజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లో నషా ముక్త్ భారత్(మిషన్ పరివర్తన) జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా పోస్టర్ ను లాంచింగ్ చేయించడం జరిగింది. ఈ నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి కమిటీలో ఉన్నటు వంటి మెంబర్లయిన పోలీసు , జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ , ఎక్సైజ్ , విద్య , వైద్య , సార్ఫ్ న్యూ హెూప్ ఎన్ జీవో లు మత్తు పదార్థాలకు అలవాటు పడినటువంటి యువత పిల్లలు దాని బారి నుండి రక్షించి , వారికి మెడికల్ , రిహాబిలిటీషన్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని కమిటీ సభ్యులను కోరారు. అదే విధంగా జిల్లాలోనీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఏసీపీ లక్ష్మి నారాయణ , సంక్షేమ అధికారి నరసింహా రావు , ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ , జిల్లా వైద్యఅధికారి మనోహర్ , జెడ్పీ సి ఈ ఓ శోభా రాణి , జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ , సిడిపిఓ జ్యోష్ణ , జిల్లా లీగల్ సెల్ అథారిటీ శంకర్ ప్రకాష్ రెడ్డి , న్యూ హెూప్ ఎన్ జీవో కోమలి, సార్ఫ్ ఎన్ జీవో ప్రమీల , సంక్షేమ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ శశికళ , యశోద , మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ శ్రవణ్ , మంజుల , సుమ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మార్చ్ 28 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపాలిటీ లోని ప్రతి వార్డులో సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృందంకుమార్ ఈరోజు కేశవ నగర్ లో గత వారం రోజుల కింద మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పర్యటించారు.కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు కాలనీవాసులు బృంగి ఆనంద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీని ఆదర్శంగా చేయడమే తమ లక్ష్యం అని అందులో భాగంగా ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచులు జిల్లెల రాములు. దామోదర్ గౌడ్. రాకేష్ కుమార్. తలసాని పాండురంగారెడ్డి. మాజీ కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి. గోరటి శ్రీనివాసులు. బొమ్మ ఆంజనేయులు. బృంగి ప్రవీణ్. ఆంజనేయులు. మల్లికార్జున్. శ్రీనివాస్ గౌడ్. రామకృష్ణ. మైబు. మల్లేష్. నరసింహ. ప్రసాద్. చెన్నయ్య. ప్రవీణ్. జిల్లెల్ల రవి గౌడ్. చంద్రకాంత్. దున్న సురేష్. పరశురాములు. తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండండి



**-యువతకు ఎస్సై రవి సూచన...**

**శంకరపట్నం:మార్చి28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కష్టం లేకుండా డబ్బులు సంపాదించవచ్చని బెట్టింగ్ యాప్ లకు మొగ్గు చూపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రజలను,ముఖ్యంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. యువత విద్యార్థులు ఆన్లైన్ గేమింగ్, లకు పాల్పడి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి,డబ్బులు కోల్పోయి,అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చేవన్నీ నిజం కాదని ఎవరో ఒక్కరు బెట్టింగ్ యాప్ ల ద్వారా డబ్బులు గెలుచుకున్నారని వెర్రితనంగా యువత ఆ వలలో చిక్కుకోవద్ధని సూచించారు.బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమని వీటిలో చిక్కుకుంటే బయటకు రావడం కష్టమవుతుందని, యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయని అన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్,గివింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లో బెట్టింగ్ కు పాల్పడి,ఆన్లైన్ గివింగ్ యాప్ లో గేమ్స్ ఆడిన ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే 100 కి డయల్ చేసి సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు.

## బీసీల పోరుగర్జన పోస్టర్ ఆవిష్కరణ..



**కరీంనగర్,మార్చి 28( మన వార్త ప్రతినిధి)**

సీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు హలో బిసి చలో ఢిల్లీ మేమెంతో మాకంత అనే నినాదంతో శుక్రవారం తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో బీసీల పోరు గర్జన పోస్టర్ మరియు కరపత్రం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జన దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ న్యూఢిల్లీలో లక్షలాది మందితో బీసీల పోరుగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు.. అంతేకాక రిజర్వేషన్లు ఎవరికి ఇచ్చే బిక్షం కాదు బీసీల సామాజిక హక్కు అని తెలిపారు.. నరేంద్ర మోడీ గారు 11 ఏళ్ల పాలనలో కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టలేదు కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచలేదు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడం లేదు చట్టసభలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం లేదు మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించలేదు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించలేదు బీసీలపై విధించే క్రిమినర్ను రద్దు చేయలేదు జాతి జన గణన బీసీ కులగనన చేపట్టలేదు పేరుకు మాత్రమే బీసీ ప్రధాని బీసీలకు అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న ఘన చరిత్ర వారికి మాత్రమే దక్కుతుందని తెలిపారు.. ఏప్రిల్ 2న జరిగే చలో ఢిల్లీ ఆందోళనలకు బీసీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి , బియ్యని తిరుపతి , గుమ్మడి శ్రీనివాస్ , వరాల నరేందర్ మరియు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో ఇఫ్తార్ విందు..




**జమ్మికుంట, మార్చి 28( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి మసీదు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ దేశిని కోటి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ ఇన్చార్జి వోడతల ప్రణవ్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందును స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతలప్రణవ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం తేడా లేకుండా మతసామరస్యాన్ని చాటుతూ ఒకరి పండుగలకు ఒకరు హాజరవుతూ మనమంతా ఒక్కటే అన్న భావంతో పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ముస్లిం పెద్దలు,కొత్తపల్లి పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## రావులపుల్లాచారి కి రవీంద్రభారతిలోఘన సన్మానం..





**హుజురాబాద్,మార్చి 28( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ రవీంద్రభారతి మినీహాల్లో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో రాష్ట్రసంగీత, నాటక అకాడమీ మాజీ అధ్యక్షుడు బి.శివకుమార్, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థానక అధ్యక్షుడు తడకమళ్ల రాచంద్రరావు, అధ్యక్షుడు ఆకుల సదానందం, ప్రధానకార్యదర్శి సాదుశ్యాంప్రసాద్, ఉపాధ్యక్షుడు సోమఅంజిరెడ్డి. కోశాధికారి సూర్యవర్ధన్ రెడ్డి, ఆచార్య డీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కు చెందిన కవి , కథ , నాటక రచయిత , నంది అవార్డు గ్రహీత శ్రీ రావుల పుల్లాచారి గారిని వారు నాటక రంగంలో చేసిన విశేష కృషికి గాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ. నాటక సమాజాలను ఐక్యం చేస్తూ. భవిష్యత్ తరాలకు నాటకకళను అందించేందుకు తెనాసస చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నాటకోత్సవాలను నిర్వహించాలని, కళా ప్రదర్శనలకు ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం కోరాలన్నారు. సాంఘీక, పౌరాణిక పద్యనాటకాలను పటిష్టంగా ప్రదర్శించేందుకు ఆయా సంస్థలు నిపుణుల మార్గదర్శకత్వంలో పటిష్టంగా కృషిచేయాలన్నారు. ప్రజలను ఆకర్షించే విదంగా నాటకాలను ప్రదర్శించడమే కాకుండా ప్రజలు ఉన్నచోటనే ప్రదర్శించి ఈ కళలకు ప్రాముఖ్యతను పెంచేవిధంగా పాటుపడాలని వక్తలు సూచించారు. నాటక రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు పురస్కారాలు అందజేయడంతోపాటు తెనాసస జిల్లా కమిటీల అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య తరపున నాటకరంగ సేవా పురస్కారాలు అందుకున్న ప్రముఖులలో వరకవుల నరహరిరాజు (మహబూబ్నగర్), తోట సత్యనారాయణ (రంగారెడ్డి), రావుల పుల్లాచారి ( కరీంనగర్ ), జి.సాయన్న (నల్గొండ), వేముల ప్రభాకర్ (వరంగల్), నాయిని వీరబ్రహ్మం (ఖమ్మం), తిరునగరి రాములు (మెదక్), కుమ్మరి కుంట కళాదరావు (నిజామాబాద్), పొన్నకంటి దక్షిణామూర్తి (అదిలాబాద్), రాజబాబు (హైదరాబాద్) ఉన్నారు.

## కన్నాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు...



**శంకరపట్నం:మార్చి 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని కన్నాపూర్,ధర్మారం గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు ఇంటిటికీ బోనం తీసి నెత్తిన పెట్టుకొని శివ సత్తుల పూనకాలతో పోతరాజుల విన్యాసాలతో ఆలయం చేరుకొని అమ్మవారిని దర్శించుకొని నైవేద్యం సమర్పించారు. నృత్యాలు చేస్తూ నెత్తి పైన పోచమ్మ బోనం ఎత్తుకొని భక్తి పరవశంతో ఊరేగింపుగా డప్పుచప్పుల్ల నడుమ శివసత్తుల పునకాలతో పోచమ్మ తల్లి ఆలయం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బెల్లం పాయసం,నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సోదరా భావానికి ప్రతీక ఇఫ్తార్ విందు..



**జమ్మికుంట,మార్చి 28( మన వార్త ప్రతినిధి):**

ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని టీ డబ్ల్యూ జే ఎఫ్ హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అన్నారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహన్, ఏ బూసి సంపత్,ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా హాజరైన జమ్మికుంట తాసిల్దార్ జి .రమేష్ , జమ్మికుంట పట్టణ సీఐ, వరగంటి రవి, లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారని అన్నారు.ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు.పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్న పిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కటోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రవి,తహసిల్దార్ రమేష్,అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోజన్, యేబూషి సంపత్,భూపతి సంతోష్, సహయ కార్యదర్శిఖాజా ఖాన్, దొడ్డె రాజేంద్ర ప్రసాద్,వలిపిరెడ్డి శ్రీనివాస్, రచ్చ రవి, రఫిక్,రాజు,సంతిస్, వంశి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హామాలీ, దాడువాయి కార్మికులకు లైసెన్సులు పంపిణీ..



**జమ్మికుంట, మార్చి 28( మన వార్త ప్రతినిధి):**హమాలీ, దాడువాయి కార్మికులకు మార్కెట్ చైర్మెన్ లైసెన్సులు పంపిణీ చేశారు.రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ల ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ లోని హమాలీ మరియు దాడువాయి కార్మికులకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం లైసెన్సులను అందించారు.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలి మరియు దాడువాయి కార్మికులకు వారికి సంబంధించిన లైసెన్సుల విషయంలో పాలకవర్గం లేక కొద్ది రోజులుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన వారు హమాలి మరియు దాడువాయి కార్మికులకు తక్షణమే లైసెన్సులు జారి చేయవలసిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు. శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం ల చేతుల మీదుగా హమాలి మరియు దాడువాయి కార్మికులకు లైసెన్సులను అందించారు. హమాలి దాడువాయి కార్మికులు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఘనంగా సత్కరించి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే రైతు సోదరుల శ్రేయస్సు కోసం మరియు కార్మిక సోదరుల కోసం బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని రైతు సోదరులకు మరియు కార్మిక ఏ సమస్య వచ్చినా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా, హమాలి మరియు దాడువై సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మరియు హమాలీ దాడువాయి కార్మికులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం..

**జమ్మికుంట, మార్చి 28( మన వార్త ప్రతినిధి):**ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంటే రాజ్యాంగాన్ని అపహస్యం చేసేలా బీజేపీ పార్టీ ప్రవర్తిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో జరిగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ మండల స్థాయి సన్నాహక సమావేశం ఆయన పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అవమానపరిస్తే వారిని స్మరించుకుంటూ రాజ్యాంగాన్ని రక్షించుకునేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడం తప్ప దేశానికి బీజేపీ పార్టీ ఏం చేయలేదని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాలను సమన్యాయం చేసిందని అన్నారు.పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానించిన బీజేపీ నాయకుడు అమిత్ షా పదవి రాజీనామా చేయాలని,ఆయన్ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు సుంకరి రమేష్,మండల అధ్యక్షుడు పర్శరామరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డైరక్టర్లు,ధర్మారం సింగిల్ విండో చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య,దేశిని కోటి,సాయిని రవి,పూదరి శివ,రాకేశ్,అనిల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములుగూరి సదయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి,జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక,పిడుగు భాగ్య,తోట స్వప్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు,కార్యదర్శి సజ్జు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ నాయకులు,ఎన్ఎస్యూఐ నాయకులు,ఎస్సీ సెల్,బీసీ సెల్,మైనారిటీ సెల్,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.